

యాదగిరిగుట్టలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన ఆటో యూనియన్ కార్మికులు

# కుట్రల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

యాదగిరిగుట్ట, నవంబర్ 21 : కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే రాష్ర్టాన్ని అమ్మేస్తరని, కుట్రల కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం 9వ వార్డు సభ్యురాలు కందడి స్వప్నావెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏక్ మోహన్‌రెడ్డితో పాటు 50 మంది, రాజాపేట మండలంలోని కుర్రారం నుంచి 100 మంది గౌడ సంఘం నాయకులు, నర్సాపురం గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు, బొమ్మలరామారం మండలంలోని చొప్పరిచెట్లతండా నుంచి 100 మంది, మల్యాల నుంచి 100 ముదిరాజ్ సంఘం నాయకులు, యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన 100 మంది ఆటో యూనియన్ సభ్యులు, లప్పనాయక్‌తండాకు చెందిన 50 మంది నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఆలేరు నియోజకవర్గంలో రూ. 5 వేల కోట్లతో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాలు, బీజేపీ వేస్తే కుల, మత గొడవలు చెలరేగుతాయని చెప్పారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ధరణి పోర్టల్‌ను తీసివేసి పాత రెవెన్యూ వ్యవస్థను తీసుకువచ్చి, రైతుల భూమి హక్కును తీసివేస్తారన్నారు. రైతులను ఆగం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని, ఇలాంటి పార్టీకి అధికారం ఇవ్వొద్దని ప్రజలకు సూచించారు. దొంగ మొక్కులు, సాధ్యం కానీ హామీలు ఇస్తున్న కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఇతర రాష్ర్టాల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, ఇక్కడికి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. మూడోసారి బీఆర్‌ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యాదగిరిగుట్ట పట్టణాధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, బీఆర్‌ఎస్ మోటకొండూర్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, ముత్తిరెడ్డిగూడెం సర్పంచ్ ఆడెపు విజయాస్వామి, యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షుడు దంతూరి మచ్చగిరిగౌడ్, ఉపాధ్యక్షుడు ఆడెపు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మహేందర్, ఆడెపు బాబు పాల్గొన్నారు.

## బీజేపీ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

ఆత్మకూరు(ఎం), నవంబర్ 21 : మండలంలోని కామునిగూడేనికి చెందిన బీజేపీ వార్డు సభ్యుడు లోడి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు 10 మంది నాయకులు మంగళవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, జిల్లా నాయకులు హరిదీప్‌రెడ్డి, మండలాధ్యక్ష, కార్యదర్శులు బీసు చందర్‌గౌడ్, పంజాల వెంకటేశ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దశరథగౌడ్, వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే తుర్కపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్

నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- కాంగ్రెస్ మాయమాటలు నమ్మి కష్టాలు కొని తెచ్చుకోవద్దు
- ప్రజల మధ్య ఉంటున్నా.. మరోసారి ఆశీర్వదించండి
- బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- తుర్కపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం



తుర్కపల్లి : వీరారెడ్డిపల్లిలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

తుర్కపల్లి, నవంబర్ 21 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే తుర్కపల్లి మండల కేంద్రంలో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని బీఆర్‌ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు గంధమల్ల, ఇందిరానగర్, బీమరిగూడెం, వీరారెడ్డిపల్లి, ఎన్‌జీ బండల్, కొనాపురం, ఇబ్రహీంపురం, దత్తాయపల్లి, వేల్పుపల్లి, గుజ్జవాణికుంటతండా, జంగారెడ్డికుంట తండా, వెంకటాపురం, దయ్యంబండతండా, మంచిరోణిమామిళ్ల గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్‌గౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. పారిశ్రామిక ప్రగతిని గ్రామీణ ప్రాంతాలకు సైతం విస్తరించాలనే లక్ష్యంతో తుర్కపల్లిలోని 72 సర్వే నంబర్‌లో 138 ఎకరాలను సేకరించి ఇండర్‌స్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇండస్ట్రియల్ పార్క్ ప్రారంభమైతే నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత స్థానికంగా ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. కొండపోచమ్మ రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలు తెచ్చి తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాల్లో చెరువులు, కుంటలు నింపామని.. బీడుభారిన భూముల్లో గోదావరి జలాలు రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మితే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే అవుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి 3గంటల కరెంట్ చాలు అని రైతు బంధు తీసుకునే రైతులు బిచ్చగాళ్లు అని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని అంటున్నారన్నారు. 24గంటల కరెంట్ ఇస్తూ రైతాంగానికి అన్ని విధాల అండగా ఉంటున్న బీఆర్‌ఎస్ కావాలో.. ఆహంకారపూరితంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు. తుర్కపల్లికి కూతవేటు దూరంలో ఉన్న యాదగిరిగుట్టలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ... ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తనను మరోసారి ఆశీర్వదించి కారుగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ బీకునాయక్, ఎంపీపీ బూక్యా సుశీలారవీందర్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్, సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేశ్, అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్ష, ఉపాధ్యక్షులు పోగుల ఆంజనేయులు, నామసాని సత్యనారాయణ, సర్పంచులు కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, చాగర్ల వాణి, మహేందర్, రామోహన్‌శర్మ, వాణిశ్రీ, ఎంపీటీసీలు గిద్దె కర్ణాకర్, కనకలక్ష్మి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షురాలు పలుగుల ఉమారాణి, మండల మహిళాధ్యక్షురాలు శోభ, బీఆర్‌ఎస్‌వీ నియోజకవర్గ అధ్యక్షుడు ర్యాకల రమేశ్‌యాదవ్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.



వీరారెడ్డిపల్లిలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు

## నేటి నుంచి మత్స్యగిరి లక్ష్మీనరసింహుడి బ్రహ్మోత్సవాలు



మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం

వలిగొండ, నవంబర్ 21 : మండలంలోని వెంకటాపురం పరిధిలో గల మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయని ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. 25న స్వామి వారి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.




సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఆటో కార్మికులు

## సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

యాదగిరిగుట్ట, నవంబర్ 21 : మూడోసారి అధికారంలోకి రాగానే యాదగిరిగుట్ట కొండపైకి ఆటోలను అనుమతిస్తామని మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీపై ఆటో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని స్వామివారి వైకుంఠ ద్వారం వద్ద సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, ఆటో యూనియన్ నాయకులు ర్యాకల రాజుగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.